అంతేకాకుండా యాదృచ్ఛికంగా పరిశీలించినట్లయితే లోయర్ కాడర్ ఆఫ్ కోర్టులు ఎంతైనా పెంచవలసిన అవసరం వున్నది. అసలు పని అంతా లోయర్ కాడర్ ఆఫ్ కోర్టులకంటె హైయ్యర్ కోర్టులలో సమంగా లేదు. అయితే మన ఆర్థిక మంత్రిగారు ఒకసారి జిల్లా కోర్టులకు వెళ్ళి సర్‌ప్రయిజ్ చెకింగ్ చేసినట్లయితే, అక్కడ వాళ్ళకు, దాదాపు 19శాతం కోర్టులలో ఒకగంటో, రెండు గంటలకన్నా ఎక్కువ పని వుండడం లేదని తెలుస్తుంది. వాయిదాలు వేసి ఛేంబర్స్‌లో కూచ్చుంటున్నారు. ఛేంబర్స్‌లో ఏమి చేస్తున్నారనేది మనకు అనవసరం. లోయర్ కోర్టులలో చాలినన్ని కేసులు రావడం లేదు. ఇప్పుడు మన స్టేట్‌లో జస్టిస్ అనేది ఒక నెగ్లెక్టివ్ సబ్జక్టుగా తయారు అవుతున్నది. జడ్జస్ కాకుండా స్టాఫ్ సంగతి ఆలోచించినట్లయితే చాలా దారుణమైన పరిస్థితిలో వుంది. ఎల్. డి. సి. గా వచ్చినవాడు ఎల్. డి. సి. గా రిటైర్ అయిపోయే సంగతి మన అందరికీ తెలుసు. అటువంటి స్టాఫ్ విషయంలో తగిన శ్రద్ధ తీసుకునే వాళ్ళెవరూ మనకు కనిపించడంలేదు. కమర్షియల్ స్టాఫ్‌రోలానీ లేక తతిమ్మ డిపార్టుమెంట్సుతో పోల్చుకున్నట్లయితే ఈ జ్యూడిషియరీలో వున్న స్టాఫ్ సంగతి పరమ దారుణమయినపరిస్థితిలో వుంది. వాళ్ళకు ఒక ప్రమోషన్ లేదు. ఒక సిస్టమ్ లేదు. కాబట్టి ముందు లోయర్ కోర్టుల విషయం, అందులో వున్న స్టాఫ్ విషయం జాగ్రత్తపడాలి. అయితే దీని గురించి పరిష్కారం ఏమిటని చూస్తే ఇప్పుడు జ్యూడిషియర్‌కి 15కోట్ల రూపాయలు అలాట్‌చేశారు. జ్యూడిషియల్ సెపరేట్ వింగ్ కాబట్టి ఈజ్యూడిషియరీని ఎగ్జిక్యూటివ్‌మీద ఆధారపడకుండా చేయాలి. ఇప్పుడు కోర్టు బిల్డింగ్స్ కాని, ఛేంబర్స్ కాని, లైబ్రరీస్‌కు కాని రావలసిన ఫండ్సు అంతా పి. డబ్ల్యు. డి. నుంచి రావలసివస్తోంది. కోర్టు బిల్డింగ్స్ కావాలి. లైబ్రరీస్ బార్ అసోసియేషన్ కావాలని వాళ్ళను బ్రతిమలాడుకోవాలి. వాళ్ళ డిస్ట్రిక్ట్ జడ్జికి ప్రపోజల్ పంపించి, హైకోర్టుకి పంపించి, హైకోర్టువాళ్ళు గవర్నమెంట్‌కు రికమెండ్‌చేసి ప్లాన్ వర్క్స్ మంత్రిగారి దగ్గరకు వచ్చేటప్పటికి దాని పుణ్యకాలం అంతా అయిపోతుంది. మళ్ళా మొదటి, మీరు ఏమన్నా 15 కోట్ల రూపాయలో, 110 కోట్లో, లేక 150 కోట్ల రూపాయలో ఇవ్వండి. ఆ యిచ్చేడబ్బు టోటల్‌గా హైకోర్టువాళ్ళకు యివ్వండి. దానిమీద మళ్ళా పి.డబ్ల్యు.డి. కంట్రోల్ వుండకూడదు. అందుచేతదాని నెనపిటీ ఏమిటో, ఎక్కడ ఖర్చు పెట్టాలో

For 1984-85 Demands for Grants
Police Administration
Jails Administration
Stationery and Printing Department
Fire Services
Treasury and Accounts Administration
Pensions
Loans to Government Servants and
other Miscellaneous Loans
Administration of Justice.

అనేది ది బెస్ట్ జడ్జస్ ఆఫ్ ది హైకోర్టు, నాట్ ది పి. డబ్ల్యు. డి. వాళ్లు ఎంత సేపు వాళ్లకు కావలసిన క్వార్టర్స్, లావట్రీలు వాళ్లకు కావలసినవి కట్టుకుంటారు తప్ప జ్యుడిషియరీని గురించి ఆలోచించడం మానివేశారు. ఈ ఇచ్చేడబ్బు పూర్తిగా హైకోర్టుకి యిచ్చినేసి, దానిని ఖర్చుపెట్టే ప్రీడమ్‌కూడా హైకోర్టుకే యివ్వాలని పనవి చేస్తున్నాను. ఇప్పుడు కోర్టులలో పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌ను అపాయింట్ చేస్తున్నారు ఆ అపాయింట్ చేసే పద్ధతిలో నేను ఒక సజెషన్ ఇస్తున్నాను. ఈ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌ని ఏదో బార్‌లోనుంచో, ఎవరో్నో తీసుకుని వచ్చేవాళ్ళు. ఇదివరలో అయితే చాలా ఎమినెంట్ పీపుల్స్‌ను తీసుకవచ్చి పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌గాను, గవర్నమెంటు ప్లీడర్స్‌గాను వేసేవారు. కాని దురదృష్టవశాత్తు ఆ పద్ధతి అమలులో లేదు. కాని ఇప్పుడు వచ్చే పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ కానీ, గవర్నమెంట్ ప్లీడర్స్ కాని దాదాపు 99 శాతం అంతా రికమండేషన్స్‌మీద వచ్చేవాళ్లు కానీ, ఎఫిషియన్సీ చూసి కానీ, సీనియారిటీ చూసికాని అపాయింట్‌చేసే పద్ధతే పోయింది.

ముందుకు ఒక టరమ్ అసిస్టెంట్ సెషన్స్ కేసులు చేసిన తరువాత పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌గా చేసే ఛానల్‌కి క్రియేట్ చేస్తే ముందు సబ్ కోర్టులలో అప్పాయింటు చేయవచ్చు తరువాత పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌అవుతారు. పేజి 6లో కోర్టుల జాబితా యిచ్చారు. ట్రిబునల్స్, స్పెషల్ కోర్టులు అని యిచ్చారు. స్పెషల్ కోర్టులు ఎంత అవసరమో చూస్తే దానిలో చాలా తగ్గించుకొనే అవకాశం వుంది. లీగల్ ఎయిడ్ టు పూర్. అది నినాదానికి వినికి వస్తుంది కాని ప్రాక్టికల్‌గా వినికి రాదు. దీనికి 10 లక్షలు శాంక్షన్ చేశారు. వని చేసేవారికి తెలుస్తుంది. మా గుంటూరులో కొంత ఎక్స్‌పెరిమెంట్ చేశాము. బాగా వని చేసింది. డబ్బు చాలడం లేదు. లీగల్ ఎయిడ్ టు పూర్ చాలా ఎక్కువ చేయవలసిన అవసరం వుంది. పోలీసు శాఖ, పోలీసు వారంతా యమధర్మరాజులు అనడానికి వీలులేదు. మంచి వాళ్ళు వుంటారు. పోలీసువారికిచ్చిన నదుపాయాలను చూసినపుడు రెండు విషయాలుగా మాట్లాడవచ్చు. వారికి కావలసిన నదుపాయాలను యివ్వడం లేదని అందరకు తెలుసు. యాంటీ పోషక్ ఎలిమెంట్సుకి వున్న మొబిలిటీ పోలీసువారికి లేదు. వెహికల్స్ లేవు, ఎక్విప్‌మెంటు లేదు. కొంగలను పట్టుకోవడం లేదు. పోలీసు

వారు ఏమి చేస్తున్నారు అని మాత్రం అంటాము. పోలీసువారికి కావలసిన ఎక్విప్ మెంటు యిచ్చినతరువాత యింకా లోపాలుంటే వేరు సంగతి. అప్పుడు వారి లోపాలను ఎత్తిచూపించవచ్చు. కాన్‌స్టేబుల్స్ పరిస్థితి చాలా దారుణంగా వుంది. ఎంతమంది గ్రాడ్యుయేట్సు పోలీసు కాన్‌స్టేబుల్సుగా వస్తున్నారో చూడండి. వారికి మినిమమ్ ఎమోల్యుమెంట్సు అయినా యివ్వకపోతే వారిలో అసంతృప్తి వస్తుంది కాబట్టి లోయర్ కేడర్‌ను పెంచాలి. మొబిలిటీ పెంచాలి. వారికి వున్న సదుపాయాలను పెంచాలి. పోలీసు మెంటాలిటీలో మార్పు రావలసిన అవసరం వుంది. ఎన్ని కోట్లు ఖర్చుపెట్టినా వారి మెంటాలిటీలో మార్పు రాకపోతే చేసినదంతా వృధా అవుతుంది. ప్రజలపట్ల పోలీసుల ప్రవర్తన చూస్తే చాలా దారుణమనిపిస్తుంది. ఒకరిని తీసుకువెళ్ళి పోలీసు స్టేషనులో పడవేస్తారు. వారి పరిస్థితి చెప్పడానికి వీలులేదు. పోలీసు స్టేషనులో పడవేయడం అంటే నరకంలో పడవేసినట్లే. క్రొత్తగా పి ఆర్ పిపికి సవరణ వచ్చింది. ఇప్పుడు ఏదైనా కమీషన్సుని అప్పాయింటు చేయవచ్చు. కోర్టు నుంచి వచ్చిన కమీషన్సు కాకుండా ఎవరైనా రేప్‌పెక్ట బుల్ పెర్సన్సు, ఎం.ఎల్.ఏలు, పార్లమెంటు సభ్యులు ఇలా ఒక లిస్టు ఆఫ్ రెస్పెక్ట బుల్ పీపుల్ పోలీసు స్టేషనుకు పెళ్ళి తనిఖీ చేసే అధికారాన్ని యివ్వాలి. అలాంటి అధికారమిస్తే పోలీసు స్టేషనులో వున్న పరిస్థితి తెలుస్తుంది. ఒక మనిషిని లోపల పెడితే అతను ఎప్పుడు బయటకు వస్తారో తెలియని పరిస్థితి వుంటున్నది. డైరెక్టరేటు ఆఫ్ ప్రాసిక్యూషన్సు గురించి చాల కాలముగా ఆందోళన జరుగుతోంది. దీన్ని గురించి ప్రభుత్వం వెంటనే ఒకనిర్ణయం తీసుకోవలసిన అవసరం వుంది. పోలీసు రిక్రూమెంటేషన్సు మీద చాలమంది అధికారులను నప్పెండు చేస్తున్నారు. 6 నెలల లోపల యిస్యూడిపైడు చేయాలి. ఆ పిరియడ్‌ని ఎక్స్‌టెండు చేయవచ్చును అన్నారు. నప్పెండు చేసినతరువాత 6 నెలలు కాదు కదా 6 సంవత్సరములైనా కేసును పెక్ అప్ చేయడంలేదు. ఎంక్వయిరీ పేరుతో 4 సంవత్సరాలు సస్పెన్షనులో పెడతారు. 4 సంవత్సరాల తరువాత రీ ఇన్‌స్టేటు చేస్తున్నాం. 4 సంవత్సరాలు వారిచేత పనిచేయించుకోకుండా వారికి జీతభత్యాలు యిస్తున్నాం. అందువల్ల 6 నెలలు సస్పెన్షన్ మేండేటరీ చేయాలి. అది దాటితే రీఇన్‌స్టేటు చేసి పని చేయించుకోవాలి. ఎంక్వయిరీలో లోపము వుందని తేలితే అప్పుడు శిక్షవేయ

వచ్చు. ఇంటిదగ్గర సంవత్సరాల తరబడి కూర్చోబెట్టి జీతాలు ఇవ్వడం మంచిది కాదు. పెన్షన్ల విషయములో చాల దారుణం జరుగుతోంది. పెన్షను రూల్స్ అందరికి సమానంగా వర్తించాలి. పెనుక రిటైరయిన వారికి కొనాటి రూల్స్‌ని వర్తింపచేయకపోతే చాల అన్యాయం జరుగుతోంది. పెనుక వారికిచ్చిన జీతాలు చాల తక్కువ. వారికి పెన్షను నామినల్‌గా కూడ ముట్టడం లేదు. ఇప్పుడు జవానుకుకూడ హెచ్చు జీతం వస్తోంది. జీతాలలో వచ్చిన లేదాపలన పెనుక రిటైరైన ఆఫీసర్లకు కూడ ఎక్కువ పెన్షను రాదు. సుప్రీమ్ కోర్టు తీర్పును చదివి విన్పించారు. రిటైర్మెంటు డేటుతో సంబంధం లేకుండా పెన్షన్ల రూల్స్ అందరికి సమానముగా వర్తింపచేయాలని కోరుతున్నాను.

Sri D. Chowdary :— I would like to bnring to the notice of the Finance Minister about a news item published in the leading news paper on 14th December,1984 about the nexus the bet-weer Police and the Decoits. Itis published in the Deccan Chronicle. The allegation was that certain in-service officers as well as retired officers have told the news-paper reporter about this. The nexus bettween police and decoits and Naxalite activity also. The senior Officers in the districts are taking away the hush money. The police circles are involved in this. Whether the Government is aware of this and if so, it is amatter to be investigated. We may presume that there may be some element of truth in this allegation. If that has been there, it must be gone into and enquired into.

శ్రీమతి ఎన్. రాజకుమారి :— పోలీసు శాఖ, ఫైర్ స్టేషన్ల పైన ప్రవేశ పెట్టిన పద్దులను బలపరుస్తూ కొన్ని విషయాలు చెబుతాను పోలీసు శాఖ గురించి నా ముందు మాట్లాడిన వెంకటరత్నంగారు చెప్పారు. 30 సంవత్సరాల క్రితం ఎన్ని పోలీసు స్టేషన్లు వున్నాయో యిప్పటికి అవే వున్నాయి జనాభా పెరిగినా వాటిని పెంచలేదు. విద్యార్థులు పెరిగారని స్కూల్స్ పెంచారు, రోగులు పెరిగారని హాస్పిటల్స్ పెంచారు. కాని నేరాలు ఎక్కువయినా నేరస్థులను పట్టుకోవడానికి పోలీసు స్టేషన్లు దామాషాలో పెంచలేదు. వాటిని ఎక్కువ చేయాలి.

సంవాడ్డు, సత్తెనపల్లి, కూరపాడు ప్రాంతాలలో ఇదివరకు ఎన్ని పోలీసు 12-30p.m.
స్టేషనులు వున్నాయో ఇప్పుడూ అన్నే వున్నాయి. ఇదివరకు ఎంతమంది కానిస్టే
బుల్సు వున్నారో ఇప్పుడు కూడా అంతేమంది వున్నారు. సత్తెనపల్లి నుండి నేను
గెలిచిన తరువాత అక్కడ పట్టపగ్గాలు ఆరుగురు పొడుచుకుని చనిపోవడం జరి
గింది. నేను ఆ ప్రాంతస్థుణ్ణి కనుకనుకున్నప్పుడు మా పార్టీ కార్యకర్తలను కలసి
మాట్లాడినప్పుడు ఇవి రాజకీయ హత్యలు కావు, కేవలం కుటుంబ కలహాల వలన
జరిగిన హత్యలు అని చెప్పడం జరిగింది. ప్రజల మనస్తత్వాలలో కూడా మార్పులు
రావాలి. ఆవేశాలు, ద్వేషాలు, కోపం ప్రజలలో తగ్గించే ప్రయత్నాలు జరగాలి. వేను
వెన్నికల ప్రచారానికి వెళ్ళినప్పుడు కొన్ని విగ్రహాలకు దండలు వేయవలసిందని అడి
గారు ఎవరు వారు అని అడిగితే వ్యక్తిగత కలహాల వలన పొడుచుకుని చనిపోయిన
వారి విగ్రహాలు అని చెప్పడం జరిగింది. ఈ రోజు తగ్గాలువచ్చాయి, రేపు పొడుచు
కుంటారు అని ముందుగా తెలిసినా కూడా పోలీసు స్టేషన్స్‌కి వెళ్ళి చెప్పడానికి వీలు
వుండటం లేదు. పోలీసుస్టేషన్సు ఎక్కువగా లేకపోవడం, కానిస్టేబుల్సు ఎక్కు
వగా లేకపోవడం, వున్నవారు వెంటనే రావడానికి అవకాశాలు లేకపోవడం వంటి
పరిస్థితులు వున్నాయి. కనుక గ్రామాలలో పోలీసు స్టేషన్సు సంఖ్యను పెంచి,
అక్కడ కానిస్టేబుల్సు సంఖ్య పెంచి, వారికి టెలిఫోన్ సౌకర్యం, జీపు లేదా
మోటారు సైకిళ్ళ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

ఇక జైళ్ళ సంగతి-దెప్పాలంటే ఆడవారికి ప్రత్యేకంగా మొత్తం రాష్ట్రంలో
రెండు మాత్రమే జైళ్ళు వున్నాయి. ఆడవారికి జైళ్ళు ఎక్కువగా వుండాలనీ, వి
నేరస్థులు ఎక్కువగా వుండాలని నేను కోరుకోవడం లేదు. తమ మానాన్ని
కాపాడుకోవటానికి, ప్రాణాలు వచ్చిన భర్తల హింసనుండి తప్పుకోవటానికి, పరిస్థితుల
ప్రభావానికి తట్టుకోలేక స్త్రీలు హత్యలు చేయవచ్చునని వ్యక్తిగతంగా ఆడవారు
హత్యలు చేయరు, నేరాలుచేయరు. రాష్ట్రంలో మొత్తంమీద రెండు జైళ్ళు మాత్రమే
వుంటే వారి పిల్లలు వెళ్ళి చూడాలన్నా, వారి బిడ్డలను వెళ్ళి చూడాలన్నా చాలా
ఖర్చు, చాలా దూరం భరించవలసివస్తున్నది కనుక మరికొన్ని జైళ్ళు ఆడవారికి
ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తే బాగుంటుందేమో ఆలోచించవలసిందని మనవి
చేస్తున్నాను.

ఇక ఫయర్ సేఫ్టీస్ను విషయం చెప్పాలంటే మా ప్రాంతంలో ఫయిర్ సేఫ్టీస్ను లేవు. పట్టణాలలో మాత్రమే ఎక్కువగా వుంటున్నాయి. పట్టణాలలో అగ్ని ప్రమాదాలు జరిగినా ఎక్కువగా వ్యాపించవు. గాలి తక్కువగా వుండటం వల్ల, ఇండ్లు ఇరుకుఇరుకుగా వుండటం వలన ఎక్కువగావ్యాపించవు. పల్లెటూర్లలో గుడిసెలు ఎక్కువగా వుంటాయి. వరుసలు కొట్టాలు వుంటాయి, గడ్డి వాములు వుంటాయి. ఒక్కచోట ప్రమాదం జరిగితే పూరంతా వ్యాపించే ప్రమాదం వుంది. ఆస్తి, ప్రాణనష్టం పల్లెటూర్ల లో ఎక్కువగా వుంటుంది. కనుక గ్రామాలకు అందుబాటులో వుండేవిధంగా ఫయర్ సేఫ్టీస్ను ఏర్పాటు చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఏం. రామకృష్ణారావు :— అధ్యక్షా, ఈ డిమాండ్సుమై మాట్లాడే ముందు ఈడిమాండ్సుపై జరగుతున్న చర్చలపట్ల నా అసంతృప్తిని తెలియచేస్తున్నాను. ఒకేసారి అయిదారు డిమాండ్సు కలిపిపెట్టి ఒక్కరోజులో చర్చించి పాస్ చేయాలంటే అది ఎంతవరకు న్యాయమో ఆలోచించాలి. బడ్జెటు మొదిక్తిగా అన్నిటిని ఒకేసారి పాస్ చేసుకుపోయే అవకాశం తెలుగుదేశం ప్రభుత్వం కల్పిస్తే బాగుంటుందేమోనని అనిపిస్తున్నది. ఒక్క విద్యాశాఖ మీద మాత్రం రెండురోజులు చర్చ జరిగింది. ఈరోజు 8 డిమాండ్సు పెట్టిన్థోజున్నరలోపాస్ చేయాలంటే న్యాయం లేదు. వచ్చే డిమాండ్సు పెట్టి ఒక్కరోజులో పాస్ చేయుమంటారు. ఈ పద్ధతిని నా నిరసన తెలియచేస్తున్నాను.

ఇక, డిమాండుల గురించి మాట్లాడాలంటే పోలీసు పద్దుపై నా అభిప్రాయం చెప్పాలంటే గత 37 సంవత్సరాల కాంగ్రెసు పాలనలో పోలీసు వ్యవస్థ ఎల్లా వున్నదో 14 నెలల తెలుగుదేశం పరిపాలనలో కూడా ఏమీ మార్పులేక అల్లాగే వున్నది. పోలీసులే చట్టాలను అమలుచేయడం లేదు. సి.పి.సి. క్రింద ఒక వ్యక్తిని అరెస్టు చేస్తే 24 గంటలలోగా కోర్టుముందు హాజరుపరచాలి. కాన్నీనేను చాలెంజి చేసి చెబుతున్నాను. ఒక్క కేసులో కూడా 24 గంటలలో కోర్టుముందు హాజరు పరచడం లేదు. రెండు పార్టీల మధ్య తగాదాలు వస్తే ఒక పార్టీవర్గం వారి

డబ్బు తీసుకొని రెండో పార్టీవారిని పోలీసు స్టేషనుకు తీసుకువచ్చి కొట్టేవరిస్థితులు వున్నాయి. తహసిల్దారు, ఆర్.డి.ఓ.ల నుండి ఇంజెక్షన్స్ తెచ్చినా పోలీసులు ఖాతరు చేయడంలేదు. ఎస్.పి.లు డైరెక్టుగా లంచాలు తినరు. కాని ఎస్.ఐలు ప్రతి నెలా యింత అని మామూలు ఇస్తూవుంటారు. కానిస్టేబుల్స్ నుండి ఎస్.పి వరకూ అందరుకూ వాటాలు వుంటాయి. మొన్న ఒక కేసు సందర్భంలో కలెక్టరుచేత విచారణ చేయించండి అని మేము కోరినప్పుడు మీరు ఇద్దరు గోలచేస్తే మేము గోల చేయడానికి 200 మందిమి వున్నాము అని భాస్కరరావుగారు సమాధానం చెప్పారు. కలెక్టరుచేత విచారణ చేయించండి అని మేము కోరినా వారు విన్పించుకోలేదు. మంత్రిగారే పోలీసులు చేసే తప్పుడు పనులను సమర్థిస్తే ఆ డిపార్టుమెంటు ఎట్లా బాగుపడుతుందని అడుగుతున్నాను. పోలీసులు ఇచ్చిన స్టేటుమెంటులనే మేమిక్కడ చదువుతాము. అనే పద్ధతిలో మంత్రులు వుంటే ఎవరికి న్యాయం జరగదు. నేను ఒకటి రెండు కేసులు మంత్రిగారి దృష్టికి తీసుకువస్తాను.

అంతకంటే మేము చేసేది ఏమీలేదనే పద్ధతిలో వుంటే ఎట్లారు జగుతుంది? ఉదాహరణకు ఒకటి రెండు కేసులు చెబుతాను కొత్తగూడెము తాలూకాలో సుజాత నగర్ అనే గ్రామం వుంది. అక్కడ మా పార్టీవాడే చనిపోయాడు, మా పార్టీ వారి మీదనే కేసులు పెట్టారు. అసలు చంపిన వాడు ఎవరో పోలీసులకు తెలుసు. చెప్పాము.అయినా చంపినవారిలోనుండి ఒకడిని ఎప్రూవర్‌గా తీసుకొని మామీదకేసు పెట్టారు. డి.ఐ.జి.తో తంటాలు పడితే సి బి సి ఐడి చేత ఎంక్వయిరీ చేయించారు. నాకు తెలిసింది ఏమిటంటే—అఫిషియల్‌గాకాదు—ఇప్పుడు కేసు స్టేషనులోకి వస్తుంది సి బి సి ఐ డి ఎంక్వయిరీలో ఇది అబద్ధం అని తేలింది గాబట్టి ఎట్లాగో స్టేషనుకు వస్తున్నదని అందుకని కేసును విత్‌డ్రా చేసుకోవడం సాధ్యంకాదని లోకల్ పోలీసు వాళ్ళు చేప్పేది. అసలు కేసు ఏమిటి? మా పార్టీవారిని యిరికించడానికి ఒక స్త్రీ శీలాన్ని యిందులో యిన్‌వాల్వ్‌చేసి, ఆ స్త్రీతో సంబంధం వుండడం వల్ల మర్డరు జరిగిందని చెప్పారు. అది ఎంతవరకు పోయింది అంటే దానిలో వున్న విషయం నిజాలు తెలుసుకోవడానికి ఒక విషయం చెపితే అర్థం అవుతుంది. నేను ఎస్.పి. గారికి చెప్పాను వాళ్ళని యిట్లా క్రాసుకుస్తున్నారు మీరు వచ్చి విచారించండి అంటే

ఎస్.పి, వారు వెళ్ళి కూర్చున్నారు. ఎ.ఎస్.పి.గారిని ఎస్.పి. గారు అడిగితే, నిజానికి నాకు తెలియదు ఆ అమ్మాయితో సంబంధం లేదని చెపితే వెంటనే ఎస్.పి ఒక కర్ర తీసుకొని నాలుగు బాదాడు ఎస్.పి.గారి ఎదురుగానే. ఎ ఎస్.పిగారిచేత నిన్నటి దాకా దెబ్బలుతిన్న అతను, అంతవరకు కాళ్లక్రింద కర్రలు పెట్టబడి మెడలమీద కర్రలు పెట్టబడి అనుభవించిన టార్చర్‌ను గుర్తు చేసుకొని, యీ ఎస్.పి.గారుకూడ అదేవిధంగా తంతారేమోనని భయపడి ఆ అమ్మాయి భర్త ఎదురుగానే ఆమెతో నాకు సంబంధం వుందని ఒప్పుకున్నాడండే ఎంత టార్చర్‌కు గురి అయితె ఒప్పుకున్నాడో ఆలోచించండి. ఆ అమ్మాయి భర్త సమక్షములోనే ఆమెతో తనకు సంబంధం వుందని చెప్పాడంటే కామన్‌సెన్సుతో ఆలోచిస్తే ఎంత టార్చరుకు గురి అయ్యాడో అర్థం అవుతుంది. అలాగే మా స్వరాజ్యంగారి నియోజకవర్గమైన తుంగతుర్తిలో మంత్రాలు వస్తాయని ఒక మంత్రిగాడిని అతని పార్టివారు ఎవరో చంపితే మా మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీవారు చంపారని మావారిమీద కేసుపెట్టి పోలీసు స్టేషనులో పెట్టి మా వారిని తన్నారు. జి. కొత్తపల్లి కేసు. పి.పి.యం వర్కర్సుకు మంత్రాలమీద ఎంత నమ్మకం వుంటుందో తపకు తెలుసు. మావారే చంపారని తీసుకువెళ్ళి పోలీసు స్టేషనులో పెట్టి తన్నినా అడిగే దిక్కుమొక్కులేదు. అసలు ఎవరయినా పోలీసు స్టేషనుకు వెళ్ళి దరఖాస్తు యివ్వడానికే భయపడే పరిస్థితి వుంది. గోరంట్లలో దూచిగాని పాపయ్యను 13-3-1984 నాడు అరెస్టు చేసి తీసుకు వెళ్ళి వివరీతంగా కొట్టాము. నా కల్లంనుండి పదివేల రూపాయల విలువచేసే ఆముదాలు పోయాయని దరఖాస్తు యిచ్చుకోవడానికి పోతే అతనిని పట్టుకొని కొట్టారు. దరఖాస్తు యివ్వడానికి పోలీసు స్టేషనుకు పోవడంకూడ ప్రమాదమే. ఎందుకంటే అవతలివాడు వచ్చి ముందుగానే డబ్బు యిచ్చి వుంటాడు. ఈరకంగా పోలీసు డిపార్టుమెంటు వుంది. మొన్న అనంతపురములో 17నాడు పోలీసులు చేసిన సంగతి తెలుసు. పోలీసు ట్రైనింగు కాలేజి వద్ద వున్న గార్డుమీద ఎవరో పిల్లవాడు రాయి వేశాడట దానితో వూరిమీదపడి చేసిన గందరగోళం అంతా పేపర్లో వచ్చింది. రిక్షాలో భార్యాభర్తలు పోతూవుంటే భర్తను ప్రక్కకు నెట్టి భార్యవట్ల చేసినటువంటి గోల 17 నాడు అనంతపురంలో జరిగింది. పోలీసులు తాము యితరులను రక్షించాలనే ఆలోచన లేకుండా మాకు అన్నం, చొక్కా, టోపి దొరికాయి

గాబట్టి ప్రతివాడిని తన్నడానికి మాకు హక్కువుంది అనుకుంటున్నారు. బ్రిటిష్ కాలమునుండి వస్తున్న వారి ప్రవర్తనను మనం మార్చలేక పోయాము. 27 సంవత్సరాల కాంగ్రెసు ప్రభుత్వం 14 నెలలు తెలుగుదేశం ప్రభుత్వము గాని మార్చ లేక పోయాయి. ఇక పయిన వుండే ఆఫీసర్ల సంగతి చెబుతాను. మా ఖమ్మం ఎస్. పి. గారు కారులో పోతూ వుంటే ఆయన కారు ఆర్.టి.సి. బస్సుతో రాచుకు పోయింది. ఆ కారు డ్రైవరు తప్పా లేక ఆర్.టి.సి. డ్రైవరు తప్పా అనేది చెప్పడం లేదు. అక్కడ అప్పుడు బస్సులో పాసింజర్సు వున్నారు. పాసింజర్సు అందరు వుండగానే ఆ ఆర్.టి.సి. డ్రైవరును క్రింపికి లాగి నాలుగు తన్ని పాసింజర్సుతో వున్న ఆ బస్సును అక్కడనే ఆపివేసి, ఆ డ్రైవరును తీసుకొని ఇల్లెందు పోయినాడు. ఇల్లెందు పోలీసు స్టేషను నుండి ఖమ్మం డిపోకు ఫోనుచేస్తే డ్రైవరు వచ్చి ఆ బస్సును తీసుకుపోయాడు. ఈ డ్రైవరును మాత్రము మూడు రోజులు యిల్లెందు పోలీసు స్టేషనులో పెట్టి తన్నారు. ఎస్.పి.గారి కారుతో రాచుకు పోయింది. ఆ కారు డ్రైవరు తప్పు కావచ్చు లేకపోతే ఆర్.టి.సి. డ్రైవరు తప్పు కావచ్చు, తప్పు అయితే కేసు పెట్టాలి. కాని పాసింజర్సును యిబ్బంది పెట్టి అతనిని తీసుకువెళ్ళి తన్నే పరిస్థితి ఎందుకు వచ్చింది? ఈ మధ్యన నెలరోజుల క్రితం నేలకొండపల్లిలో వారం రోజులు యిద్దరిని తీసుకువెళ్ళి పోలీసు స్టేషనులో పెడితే కోర్టు నుండి సర్చ్ వారంటు తీసుకుని లాయరు, బేలిఫ్ పోతే అక్కడవున్న ఎస్.ఐ., సి. ఐ. వారిద్దరిని కూడ తన్ని లోపల వేయండి అన్నాడు. ఆదొక యిండివిడ్యువల్ యిల్లు కొన్న తగాదా. ఆ సందర్భములో వారిని అరెస్టు చేశాను. ఎప్పుడయితే వకీలు బేలిఫ్ వెళ్ళారో వారిమండే అప్పటికప్పుడు అరెస్టు వారంటు వ్రాసి యిప్పుడే తీసుకొని వచ్చాము. అరెస్టు చేస్తున్నాము. మేము కోర్టుకు తీసుకు వస్తామని చెప్పారు. ఇక శాంతిభద్రతల పరిస్థితి ఎక్స్ట్రీమిస్ట్ యాక్టివిటీస్ చూస్తున్నాము. ఇంత ఎక్సెసివ్ ప్రవర్తన కలిగినటువంటి పోలీసులు వాస్తవంగా తుపాకులు తీసుకొని ప్రభుత్వాన్ని సవాలు చేస్తున్న నక్సలైట్సు విషయములో ఏమి శ్రద్ధ తీసుకుంటున్నారు. వాస్తవంగా ప్రభుత్వం పోలీసులు ఇన్సుయన్‌గా నక్సలైట్సును అణచాలనుకుంటే, నక్సలైట్సు సంఖ్య, వారి వద్ద వున్న ఆయుధ సంపత్తితో ప్రభుత్వమువద్ద వున్నటువంటి ఆయుధసంపత్తిని పర్సనల్‌ను పోల్చుకు చూచిన

యితే, వారిని అణచడం అసాధ్యమైన విషయం ఏమీ కాదు. ప్రభుత్వము వద్ద పోలీసులవద్ద జన్యుయన్‌నెస్ లేకపోవడం వల్ల యీ అశ్రద్ధ జరుగుతున్నది. అందు కని నక్సలైట్సు పెరుగుతున్నారు. రెండవవైపు నక్సలైట్సు తిరిగే అడవి ప్రాంతాలలో వున్న గిరిజనుల పరిస్థితులను ప్రభుత్వము మెరుగుపరచడానికి తగు చర్యలు తీసుకోవడం లేదు. వారికి తగిన సౌకర్యాలు కల్పించి ఏ విధమైన భయంలేకుండా చర్య తీసుకోవడం లేదు. భయంవలన వారు నక్సలైట్సు వైపు పోతున్నారు. వారికి తగు రక్షణ కల్పించే స్థితిలో పోలీసులు లేరు. మొన్న భద్రాచలం వూరు మీద పడి యిద్దరి కాళ్ళుచేతులు విరగగొడితే పోలీసులు వెళ్ళి అడిగితే నక్సలైట్సు కాదు గొట్టి బోయలు వచ్చి మిరపకాయలు ఎత్తుకుపోతూవుంటే యిది జరిగింది అని చెప్పారు. కొట్టబడినవారు మా పార్టీకి సంబంధించినవారు అక్కడికి పోయి మాట్లాడిన తరువాత అసలు విషయం తెలుసుకొని పోలీసులకు రిపోర్టు చేయడం జరిగింది. కాని అదివరకు పోలీసులు గొట్టి బోయలు వచ్చి చంపారు గాని నక్సలైట్సు కాదని పత్రికల్లో రేడియోలో రిపోర్టు చేశారు. మేము వాస్తవాలు చెప్పిన తరువాత పోలీసులు యాక్సెప్ట్ చేశారు. కాని పోలీసులు అంగీకరించిన వాస్తవాలను యిదివరకు పత్రికలలో, రేడియోలో చెప్పినది తప్పు యిదివాస్తవము అవి తిరిగి ప్రకటించలేదు. జనం మొదట భయపడి నక్సలైట్సు అని చెప్పలేదు. తరువాత చెప్పారు. ఇప్పుడు వారి రక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి? వారి రక్షణకు యింతవరకు చర్యలు తీసుకోకపోతే ఎట్లా?

ఇంకొక విషయం యేమిటంటే ఒక జిల్లాలో ఉన్నటువంటి నేటివ్స్‌ను అదే జిల్లాలో పంచాయతీరాజ్ తరపడి అక్కడనే ఉండేటటువంటి పని యిదికూడా లంచ గొండి విధానానికి ప్రోత్సాహం యివ్వడానికి వీలుపుతుంది. ఇది జరుగుతోంది. ముఖ్యంగా మా ఉమ్మడి జిల్లాలో నత్తుపల్లి, ఆళ్వారావు పేట పోలీసు స్టేషనులలో ఆ జిల్లావారిని అనేక రోజులు మంచి అక్కడ వుంచడం అనేది వుంది. ఇటువంటివి యింకా యెన్నో చోట్లు ఉన్నాయి. మా నత్తుపల్లి, ఆళ్వారావు పేట. విషయం చెబుతున్నాను. ఇంకా యెన్ని చోట్ల ఉన్నాయో ఆలోచించండి తెలుస్తుంది. అయితే ఒక పోలీస్ పద్ధతి చెప్పినాను. మీగవర్నమెంటు వచ్చిన తర్వాత యీ పోలీసులు

For 1984-85 Demands for Grants
Police Administration
Jails Administration
Stationery and Printing Department
Fire Services
Treasury and Accounts Administration
Pensions
Loans to Government Servants and
other Miscellaneous Loans
Administration of Justice.

అరెస్టు చేసిన వారిని 24 గంటలలో కోర్టులో హాజరుపరచగల్గుతారనేది ఉంది. తర్వాత పోలీసు స్టేషనుకు వచ్చినవారిని ప్రతివారిని కొట్టడం అనేది అసలు వారిని పోలీసుస్టేషనుకు తీసుకొని రావడం కొట్టడానికి కాదు; పోలీసు స్టేషను రక్షణ ఇవ్వడానికి ఉందనేది ప్రజలలో అభిప్రాయం కల్గాలి. పోలీసు స్టేషనుకు వచ్చినవారిని డబ్బులు యివ్వకపోతే తన్నడం అనేది మానివేయాలి. అందుకు తగిన చర్య తీసుకోవాలి. ఇక జుడిషియర్ గురించి చెప్పాలండే, యీ జుడిషిరీ మొత్తం మన రాష్ట్రంలో యెట్లా వుందో కాని, అసలు తాలూకాకు ఒక మేజిస్ట్రేటు కోర్టులేదు. మా ఖమ్మం జిల్లాలో ఖమ్మం, తిరుమలాయపాలెం రెండు తాలూకాలకు కలిపి ఒకటే మెజిస్ట్రేటు కోర్టు ఉంది. కొత్తగూడెం, బూర్గంపాడు, మనుగూరు 3 తాలుకాలకు ఒకే మేజిస్ట్రేటు ఉన్నారు. ఈ మూడు తాలూకాలవారు యీ కొత్తగూడెం మెజిస్ట్రేటు దగ్గరకు రావాలి. ఈ విధంగా ఉంటే కేసులు యెట్లా పెండింగు ఉంటాయనేది ఆలోచించండి. తాలూకాకు ఒక మున్సిఫ్, మెజిస్ట్రేట్ కోర్టులు లేవు. అటువంటప్పుడు 1200 మండలాలకు యెట్లా చేస్తారో ఆలోచించాలి. ఇక ఫయిర్ స్టేషను గురించి చెప్పాలంటే యివి మా భద్రాచలం డివిజన్‌లో ఒక భద్రాచలంలో తప్ప యెక్కడా లేదు. అది అడివి ప్రాంతం. చాలా విశాలమైన డివిజను. భద్రాచలంలో ఒకటే ఫయిర్ స్టేషను వుంది. అందువల్ల అటువంటి ఫయిర్ స్టేషను అడవి ప్రాంతంలో యెక్కువ చేయడానికి ప్రయత్నం చేయాలి. తర్వాత జైళ్ళ సంగతి చెప్పవలసి వుంది. నేను 1962, 1964లో జైలుకు పోయినాను. 1972లో 1975 లో జైలుకు పోయినాము. 1962, 1964లో పొలిటికల్ డిటెన్యూకు రోజుకు తిండికోసం బత్తా రూ. 1 1/2 యిచ్చేది, యీనాడు 1983లో కూడా రూ. 3 1/2 యిస్తున్నారు. 1964కు ఉన్న ధరల సూచిక యిప్పుడు మనము చూపించే ధరల సూచిక 5 రెట్లు పెరిగింది. 1960లో రూ. 3 1/2లు యిచ్చినప్పుడు 1983లో గవర్నమెంటు ధరల సూచిక 18 1/2 అయితే రూ. 3 1/2లు మాత్రమే యిస్తే ఎట్లా?

మిష్టర్ స్పీకర్ :— మంత్రుల జీతాలు కూడా పెరగలేదు కదా.

శ్రీ పెం. భాస్కర్‌రావు :— ఆ రూ. 3 1/2 లతోనే మంత్రులమ [illegible]

మనండి. శ్రీ ఎన్.టి. రామారావుగారు ఒక రూపాయి తీసుకుంటున్నారు. రాజకీయ ఖైదీలు రోజుకు 31/2 రూపాయలు యెట్లా తీసుకుంటున్నారో అట్లాగే మంత్రులుకూడా రోజుకు 31/2లుతీసుకోవడానికి అభ్యంతరం లేదని చెప్పవచ్చును కదా. కనుక జైళ్ళ పరిస్థితి ఆలోచించాలని కోరుతున్నాను. ఇప్పుడు 20 నిమిషములలో యీ 7,8 పద్దులమీద మాట్లాడడం సాధ్యంకాదు. ముఖ్యంగా పోలీసు వ్యవస్థకు లక్షమంది ప్రజలచేత ఎన్నుకోబడిన ఎం.ఎల్.ఏ. చెప్పిన రిపోర్టు ఇన్ వేలిడ్. పోలీసు ఆఫీసరు ఎస్.ఐ, తప్పు చేస్తే డి.ఎస్.సి. రిపోర్టు వేలిడ్ అనడం కాకుండా ఎం.ఎల్.ఏలు యిచ్చే రిపోర్టు వలన కొంత ఉపయోగం ఉంటుందేమో చూసి, వారిపైన చర్య తీసుకొని పోలీసులు చేసిన తప్పులు కాపాడే పని ప్రభుత్వం చేయకూడదు. మరియు పోలీసు స్టేషనుకు తీసుకొని వచ్చిన 24 గంటలలో కోర్టురో ప్రవేశపెట్టడం, పోలీసు స్టేషనులో కొట్టకుండా ఉండడం యీ రెండు పనులు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. భాస్కరరావు —— దాదాపు 15, 16 మంది వ్యక్తులు యీ పద్దుల మీద మాట్లాడినారు. నేను పోలీసు వ్యవస్థ గురించి అనేక సూచనలు, యెక్కువగా దీనిని గురించి వాస్తవాలు కూడా వచ్చినాయి. ముఖ్యంగా గౌరవ సభ్యులకు తమద్వారా మనవిచేస్తున్నాము. శాంతిభద్రతలను పరిక్షించే బాధ్యతను స్వీకరించి ప్రజాస్వీకానికి యెటువంటి లోటు లేకుండా నడిపించే బాధ్యతను ఆ రోజున యెవరైతే చెప్పబడిందో యీనాడు కూడా అదే సక్రమంగా నిర్వహిస్తున్నాము. దీనిని గురించి విమర్శలుకూడా వచ్చినాయి. మరల గౌరవ సభ్యులకు మనవినిస్తున్నాను. శాంతి భద్రతల విషయంలో యీనాడు మన రాష్ట్రం విషయం యితర రాష్ట్రాలతో పోల్చి చూస్తే చాలా బాగా ఉందని చెప్పక తప్పదు. నాతో గౌరవ సభ్యులు యేకీభవించవచ్చుము. కొన్ని రాష్ట్రాలలో శాసన సభ్యులకు గన్‌మెన్ ఉంటేకూడా బయటకు పోని పరిస్థితి ఉందని మనవిచేస్తున్నాము. కాని యిక్కడ వారు కోరితే యిచ్చినారు తప్ప ప్రభుత్వం ప్రతిఒకరికి యివ్వవలసిన పరిస్థితి కలుగలేదు. అదేవిధంగా రైతాంగం చక్కగా పంటలు పండించుకొని 115టమ్ములు ఆహారధాన్యాలు పండించుకుంటూ, రైతు కూలీ సంబంధాలలో కాని సమాజంలో ఒకరినొకరు కలిసిమెలసి

For 1984-85 Demands for Grants
Police Administration
Jails Administration
Stationery and Printing Department
Fire Services
Treasury and Accounts Administration
Pensions
Loans to Government Servants and
other Miscellaneous Loans
Administration of Justice.

ఉండడానికి కాని యెటువంటి లోపం లేకుండా యీ ఆంధ్రప్రదేశ్‌లో చక్కగా నివశిస్తున్నారు. కనుక పోలీసు వ్యవస్థ చక్కగా శాంతిభద్రతలను కాపాడడంలో అన్ని రాష్ట్రాల కన్నా మిన్నగా ఉందని చెప్పక తప్పదు. ఈ స్ట్రక్చర్ యెట్లా ఉందో ఒకసారి ఫాక్ట్ చెప్పి తర్వాత ఉపన్యాసం కొనసాగిస్తాను. డి.జి.పి. హైరెంకె ఉంటే, ఐ.జి. లా అండ్ ఆర్డరు ఉంటే తర్వాత రేంజర్ ఎట్ ఫీల్డ్ లెవెల్ ఏడుగురు ఉంటారు. తర్వాత ఎస్.పి.లు ఎడిషనల్ ఎస్.పి.లు ఉంటారు. ఇది మన రాష్ట్రంలో ఉన్న స్ట్రక్చర్. అదే విధంగా మనకు హైద్రాబాద్ సిటీలో పోలీసు కమీషనరు ఉన్నారు. అట్లాగే అడిషనల్ కమీషనర్స్ ఉంటారు. ఆరుగురు డి.సి.పి.లు ఉంటారు. అట్లాగే అర్బన్ పోలీసు అని విజయవాడలోను, విశాఖ పట్టణంలోను కూడా యీ మధ్య పెట్టడం జరిగింది. మనకు యింటిలిజెన్స్ డిపార్టుమెంటులో డి.ఐ.జి. ఒకరు అట్లాగే ఎస్.పి.లు వీరి క్రింద ఆరుగురు పనిచేస్తూ ఉంటారు. అట్లాగే క్రైమ్‌బ్రాంచి ఒకటి వుంది. అడిషనల్ ఐ. జి. ఉంటే దీని క్రింద డి.ఐ.జి. ఆరుగురు ఎస్.పి.లు కూడా పనిచేస్తున్నారు. మన రాష్ట్రంలో మొత్తం సివిల్ పోలీసులు 34,000 మంది ఉన్నారు. 1983-1984లో మనకు తేలిన లెక్కప్రకారం 34,000 మంది సివిల్ పోలీసులు ఉన్నారు. ఇందులో మనకు 13,600 మంది ఆరమ్డ్ పోలీసులు ఉన్నారు. 8,400 మంది స్పెషల్ పోలీసులు ఉన్నారు. 11,700 మంది హోమ్‌గార్డ్స్ ఉన్నారని మనవిచేస్తున్నాను. 1983-84లో మనకు యెటువంటి అవాంతరం రాలేదు. ఒకటే ఒకటి యిక్కడ కమ్యూనల్ డిస్టర్‌బెన్సు, అక్కడ నక్సలైట్సు యాక్టివిటీ ఈ రెండు తప్ప మిగిలిన విషయాలతో యే విధంగా చూచినా మన రాష్ట్రంలో శాంతిభద్రతలు చక్కగా నెలకొని ఉన్నాయి. ఆ విధంగా నెలకొని ఉండడమే కాదు, మా పోలీసు సిబ్బంది శక్తివంచన లేకుండా యీ రాష్ట్రాన్ని నడిపించినారు. కనుక వారిని అభినందించక తప్పదు. ఈ కమ్యూనల్ ట్రబుల్సు కొంతభాగం పూర్తిగా అణగద్రొక్కడం అనను కాని యీ కార్యక్రమం చేయడానికి 1983-84లో రూ. 124 లక్షలు పెట్టి దీనికి కావలసినది అందుకోవడం జరిగింది.

ఎందుకంటే అందులో భాగంగానే చూస్తున్నాము. డెకాయిటీస్ ఈవిధంగా సిటీలో వీరత్వము చేస్తున్నారని అనుకొన్నపుడు దానికి కూడా రు. 58 లక్షలు ఖర్చు

చేపి, రకరకాల స్కీములు, వారికి కావలసిన సరంజామా వారికి ఒసగూర్చవలెనని ప్రభుత్వము చర్యలు తీసుకొన్నది.

(ఇంటరప్షన్స్)

వారికి సరంజామా యిచ్చి వారిని స్ట్రెంగ్తెన్ చేయటానికి చేశాము.

శ్రీ ఎ. పదన్‌మోహన్ :— డెకాయిట్సుకు యిచ్చారా సరంజామా?

శ్రీ ఎన్. భాస్కరరావు :— మా పోలీసు ఆధికారులకు సరంజామా ఇచ్చాము. వరంగల్లులో గాని, ఖమ్మంలో గాని ఎక్‌స్ట్రీమిస్ట్సు యాక్టివిటీస్ ఎక్కువయ్యాయి. శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని అన్నపుడు ఆ ప్రాంతానికి పోలీసు పహారా చేయాలనే ఉద్దేశముతో రెండు కోట్లు ఎలాట్ చేశాము. అంతేకాకుండా, హోమ్ గార్డ్సుని పెంచవలెనని 3,600 క్రొత్తవారిని చేర్చుకోవలెనని ఆదేశాలిచ్చాము. అందులో కొంత మంది రిక్రూట్‌మెంటు జరుగుచున్నది. 151 కొత్త వెహికల్స్‌ని ఈ సంవత్సరము మార్చడం జరిగింది. పోలీసు స్టేషన్లు గురించి గౌరవ సభ్యులు మాట్లాడారు. మన రాష్ట్రములో దగ్గరదగ్గరగా వెయ్యి పోలీసు స్టేషన్లున్నాయి. బిల్డింగులు 300 లేక 400 అద్దెకు తీసుకున్నవి వున్నాయి. అద్దె ఇండ్లు ఎందుకని చెప్పి కొత్తస్కీము పెట్టి 1984-85లో రు. 8 కోట్లు శపరేట్‌గా అలొకేట్ చేయడం జరిగింది. తద్వారా ఈ కార్యక్రమాన్ని యిచ్చి, ఏవిధంగా చేసుకోవాలో ఆ విధంగా చేసుకొమ్మని చెప్పి, బిల్డింగులు కట్టుకోవడమే కాకుండా, ఆప్రాంతాన్ని డెవలప్ చేసుకొమ్మని చెప్పి, అదేవిధంగా పోలీసుకు కావలసిన సదుపాయల కొరకు మంచి కార్యక్రమాన్ని చేపట్టమని చెప్పడం జరిగింది. క్రిందటి సంవత్సరము రు. 89 కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరము రు. 96 కోట్లు కేటాయించాము. డెకాయిటీస్ 1981లో వున్నదానికన్నా 1982లో తగ్గింది. 1982లో మరల పెరిగింది. 1984లో తగ్గింది. మొత్తముమీద క్రైమ్స్ 83-84లో మర్డర్సు, రయట్స్ చాలావరకు తగ్గాయి. ఇందులో డిస్‌హ్యూట్సు లేదు. నాకు వచ్చిన ఫ్యాక్ట్సును బట్టి, గౌరవ సభ్యులకు ఆందజేస్తున్నాను. పోలీసులు ఎలా శాంతి భద్రతలను కాపాడుతున్నారని గౌరవ సభ్యులు అడుగవచ్చు. డెకాయిట్సుని కవిపెట్టడం ఈ

సంవత్సరము దాగా పెరిగింది. 1982-83లో కంటే. 216 కేసులలో ఈ సంవత్సరం డెకాయిట్సుని డిపెక్టు చేయడం జరిగింది. ఇదొకటి గర్వించవలగ్గ విషయం. పోలీసు యొక్క ఎఫిషియెన్సీకి నిదర్శనము ఇది. రేప్స్ పెరిగాయి. దీనికి రెండు కారణాలు వుండవచ్చు. నేనెవరిని అపాదించడంలేదు. రూరల్ పాకెట్స్‌లో ఎక్కువగా అవుతున్నాయి. దీనికి ఒక కారణమయి వుండవచ్చు. నేను చేప్పేదానిలో పొరపాటుంటే సరిచేయవలసిందిగా స్పీకరుగారిని కోరుతున్నాను. ఇదివరకు పబ్లిసిటీ బయటకు వచ్చి రిపోర్టు చేయడం తక్కువగా వుండేది. ఈ రోజులలో స్త్రీని బలాత్కారం చేస్తే ఆమె పోలీసు స్టేషనుకు వచ్చి రిపోర్టు చేయడంలో వెనకాడడం లేదు. ఆ కారణంచేత వున్న కేసులు యాజ్ ఇటీజ్ రిపోర్టు అయ్యాయి. క్రిందటి సారి ఎట్లా వున్నాయో, ఇపుడుకూడా అలాగే వున్నాయి. రిపోర్టు మాత్రము ఎక్కువ అయ్యాయి.

(యింటరప్షన్)

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఆ రోజు ఏమయినా అన్యాయం జరిగితే, పోలీసు స్టేషనుకు వచ్చి రిపోర్టు యివ్వకపోవడం ఈవాళ తమకు అన్యాయం జరిగితే పోలీసు స్టేషనుకు వచ్చి రిపోర్టు యివ్వడంలో ఈ తేడాకు కారణం ఏమిటో మంత్రి గారు దీనిమీద సైకలాజికల్ సర్వే ఏమయినా జరిపారా? అప్పటికీ ఇప్పటికీ తేడాకు కారణం ఎమిటో చెప్పమనండి.

శ్రీ ఎన్. భాస్కరరావు :— అదినాకు తెలియదు. కాని, ఒకటి మాత్రం గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ఆడవారికి మేము రక్షణ కల్పిస్తామని ధైర్యంగా చెప్పాము కనుక, వారు ధైర్యముతో ముందుకు వచ్చి రిపోర్టు చేస్తున్నారని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్)

నేను పూర్తిచేయకుండానే వారు ప్రశ్న వేస్తున్నారు. గ్రామాలలో క్రాగుడు, వీడియోలు, బ్లూ ఫిల్మ్‌లు, ఎచ్చలవిడిగా పెరుగుతున్నాయి. దీన్ని అరికట్టడానికి కొన్ని కార్యక్రమాలు తీసుకొంటే తప్ప, ఉద్రేకపడితే పోరపాట్లు చేయడానికి అవకాశం ముంది. నేను ఎవరిని అపాదించడం లేదు.కొన్ని కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

ఇదివరకు ఇలా కేసులు డిపెక్టు చేసి, ఆ పొరపాటు చేయబడిన స్త్రీకి వెంటనే 5వేలు ఎస్.సి; కాని ఎస్.టి. కాని యివ్వడమనేది ఇందులో వుంది. బి.సి.లకు వుందో లేదో తెలియదు. గ్రామాల్లో ఇన్నాళ్ళు దాగి, మరుగున పడినవాళ్ళు పొరపాట్లు చేస్తే, సాహసింలేక, ధైర్యంగా బయటికి వచ్చి చెప్పుకునే అవకాశము లేదు. ఇపుడు ధైర్యంగావచ్చి చెప్పుకునే అవకాశము కల్పించడం వలన స్త్రీలు వెనుకంజ వేయరని మనవిచేస్తున్నాను. బ్యాంకు డెకాయిటీస్ గురించి....

శ్రీమతి మల్లు స్వరాజ్యం :— స్త్రీల ఆత్మ గౌరవాన్ని గురించి కామెంటు చేసే హక్కు వుండవచ్చు. గానీ ఆ విధంగా అటువంటి స్త్రీలకు 5 వేలు ఇచ్చేది వుంది కాబట్టి ధైర్యంగా పోలీసు స్టేషనుకు వచ్చి చెప్పుకుంటున్నారని మంత్రిగారు అనటం, ఆత్మ గౌరవాన్ని దెబ్బగొట్టే వద్దతిగా వుంది కనుక, వారిని కరెక్టు చేసు కొమ్మని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. భాస్కరరావు :— స్త్రీలకు అత్యంత గౌరవం ఇచ్చేవాళ్ళలో నేనొకడిని. స్త్రీలకు అలాటి మాటలు అపాదించవద్దని మనవి చేస్తున్నాను. కారణాలు చెప్పేటప్పుడు, ఆది కారణంగా భావించి ఇచ్చిన ఫ్యాక్టస్ బేసిస్ చేసుకొని చెబుతున్నాను. అంతేకాని, మరొకటి మాత్రం కాదని గౌరవ సభ్యులకు సవిన యంగా మనవి చేస్తున్నాను.

శ్రీమతి మల్లు స్వరాజ్యం :— ప్రజాభిప్రాయానికి భిన్నంగా ఇంత గట్టిగా పోలీసు డిపార్టుమెంటును డెఫెండు చేసి, బదనాంలో పడబోకు మంత్రివర్యా.

శ్రీ ఎన్. భాస్కరరావు :— పోలీసును పరిపోర్టు చేస్తున్నానని అంటున్నారు. వాళ్ళ ఎఫిషియెన్సికి ఒకటే తార్కాణం. రెండు బ్యాంకు డెకాయిటీస్ హైదరాబాదు సిటీలో జరిగితె, డెకాయిటీస్‌ని డిపెక్టుచేసి, ఎత్తుకొని పోయిన డబ్బును రాబట్టిగలి గారు పోలీసులు అంటే ఒక మంచి పని చేసినపుడు మంచి చేశారని చెప్పవలసిన అవసరమంటుంది. వాళ్ళను ప్రోత్సహించవలసిన అవసరమంటుంది. బాగా చేశారని చెప్పడంలో తప్పు ఏమి వుంది? టాప్‌లో హెవి అని 15 మంది గౌరవ సభ్యులలో ఎక్కువమంది చెప్పారు. డి.ఐ.జిలు, ఐ.జి.పిలు వాళ్ళంతా ఎక్కువగా

పున్నారని అన్నారు. డి.జి.పి. ర్యాంకు ఆఫీసర్లు నలుగురు పున్నారు. ఐ.జి.పి.లు, అడిషనల్ ఐ.జి.పి.లు ఆరుగురు, డి.ఐ.జి లు 6 మంది పున్నారు. సూపరింటెండెంట్స్ 50 వేల మంది యావరేజిన పున్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూచుకుంటే పనం ఏవిధంగాను తక్కువ లేము. అక్కడ కూడా ఇదేవిధమైన పొజిషన్ పుంది. టాప్, హెవీయని, బాటమ్‌లో కానిస్టేబుల్స్ తక్కువగా పున్నారని చెప్పడానికి ఎక్కడా ఆస్కారము లేదు. నేను పూర్తిగా ఫ్యాక్ట్స్‌ని చూచుకొని పనవి చేస్తున్నాను. పోలీసు ఫయరింగ్సు 1983లో 29 మాత్రమే చేశారు. పని ఇది ఎన్ని యన్ని అపునాకాదా యని అడుగుతున్నాను. దాగా చేస్తే చేశారని చెప్పవలసిన అవసరం ప్రభుత్వానికి పుంది. 1982లో 46 ఫయరింగ్సు జరిగితే 1983 లో కేవలము 29 మాత్రమే ఫయరింగ్సు జరిగినవి. ఇంత ఘోరత వచ్చిన తరువాత, ఆఫీసర్లు చక్కగా పని చేస్తున్నారా లేదా నడిపిస్తున్నారా లేదాయని చెప్పవలసిన బాధ్యత నాపుందా లేదా? నేను పోలీసు ఎఫిషియెన్సీ గురించి చెప్పవలసిన అవసర ముంచని మనవి చేస్తున్నాను.

4200 మంది ఇపుడు దాదాపు రిటైర్ అవడం జరిగింది. ఏక్ లగ్గించడం ద్వారా, ఆ ఖాళీలు చాలావరకు భర్తిచేయడం జరిగింది. ఇంకనూ భర్తీ చేయవల సినవి కూడా తీసుకోవడం జరుగుచున్నది. 1983లో 402 ఇన్సూర్జెన్సులు, ఇంక్లూడింగు 26 మర్డర్సు ఇవి నగ్జలైట్సు యాక్టివిటీస్ 83 లో జరిగాయి. కనుక ఏవిధంగా చూచినా పోలీసు ఎఫిషియెన్సీ పెరిగిందని చెప్పడానికి నేను ప్రయ త్నిస్తున్నాను. ఫ్యాక్ట్సుని కాంట్రడిక్టు చేయడంలేదు.

ఈ విధంగా పోలీసులు చేస్తున్నపుడు గౌరవ సభ్యులు చిన్నచిన్న విషయాల మీద మాట్లాడారు. ఇలా అని వారిని నేను కించపరచడం కాదు. ఏమైనా పొలిసీ మాటర్సు మాట్లాడేటపుడు యివన్నీ చిన్న విషయాలుగానే ఉంటాయి. ఇపుడు పబ్లిక్‌కు, పోలీసులకు మధ్య గ్యాప్ ఉందని దానిని పిలప్ చేయాలని రామచంద్రా రెడ్డిగారు చెప్పారు. అది మంచి సలహా. అటు పోలీసులతో గాని యిటు ప్రజా నీకంతో గాని వారికి సత్ సంబంధాలు ఉండడం మంచిది. వాస్తవానికి బంధువులుగా ఒకరికొకరు తండ్రీ బిడ్డల మాదిరిగా ఉన్నపుడు అన్ని విషయాలు సవ్యంగా జరుగుతుంటాయి.

యీ పోలీసు వ్యవస్థలో అటువంటిసత్ భావాన్ని పెంపొందించడం మంచిదే కాబట్టి రామచంద్రారెడ్డిగారు చెప్పిన సలహా చాలా బాగుందని మనవిచేస్తున్నాను. ఫ్రీక్వెంట్ ట్రాన్సఫర్సు చేయవద్దని అన్నాడు.ఎక్కడో అవసరం అయితే తప్ప ట్రాన్స్‌ఫర్స్ చేయడానికి ఎట్లాగు వీలుపడుతుంది. మూడు సంవత్సరాలవరకూ ట్రాన్స్‌ఫర్ జరగకూడదనే జి.ఓ. పుంది. అవి అమలు చేయడంలో యీ ప్రభుత్వం వెనుకంజ వేయడం లేదు. ఎక్కడయినా పరిస్థితి చేయదాటితే ఏ పోలీసు ఆఫీసరుగాని ఎవరు గాని పొరపాటు చేస్తే అదే పోలీసు ఆఫీసరును అక్కడే ఉంచడం మంచిదికాదు. ఇపుడు రామకృష్ణారావుగారు చెప్పాడు. ఒక ఎస్.పిగారి కారకు ఒక బస్సు దూసుకు పోయించని, ముద్దుకు పొయిందని ఆ పోలీసు ఆఫీసరు బస్సు డ్రయివరును కొట్టడం జరిగించని అన్నారు. అదే వాస్తవమయితే అది ఎంత తప్పు? అటువంటి పరిస్థితులలో జనరల్‌గా సబ్జెక్టులో వ్యతిరేకత వస్తుంది. అందువల్ల అక్కడ ఆయనను ఉంచకుండా వేరొక చోటుకు వెళ్ళమని చెప్పడంలో తప్పులేదు. అంతేగాని ఫ్రీక్వెంటుగా మామూలు పరిస్థితులలో ఒక పోలీసు ఆఫీసరును ట్రాన్సఫరు చేయాలని యీ ప్రభుత్వ ఉద్దేశ్యం కాదు. తరువాత రామచంద్రారెడ్డిగారు జైల్స్ మాన్యువల్ అన్నింటిలో పెట్టాలని చెప్పారు. అవి పెషన్సు కోడ్లలో పెట్టడం జరిగింది. జైల్సులో కూడా ఆ కాపీలు ఎవైలబుల్‌గా ఉన్నాయని ఆఫీసర్సు నాకు చెప్పారు. తరువాత ఒవాసిగారు మాట్లాడుతూ హైదరాబాదులో కిడ్‌నాపింగ్ ఆఫ్ చిల్డ్రిన్ యీ మధ్య కొద్దిరోజులగా జరుగుతున్నాయని అన్నారు. దానిమీద వెంటనే చర్యలు తీసుకోమని చెప్పడం జరిగింది. ఇందులో పెద్ద ఇంక్రీజు ఏమీలేదు. ఒకటి రెండు కేసులు జరిగితే వెంటనే వాటి విషయం తెలుసుకోమని ఆఫీసర్సుకు చెప్పడం జరిగింది తరువాత రజబాలిగారు మాట్లాడుతూ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేదని అన్నారు. నేను అనేది ఏమిటంటే యితర రాష్ట్రాలలో కూడా వారు కమిటీ తరపున కాని, వారి పార్టీ కార్యకలాపాలలో గాని ప్రయాణం చేసి ఉంటారు. డిల్లీనుంచి రూన్సీ దాటి వచ్చేటపుడు పెట్టి కంపార్టుమెంటులో పెడితే తరువాత ట్రేషన్ వచ్చేసరికి పెట్టి కన పడదు. ఎక్కడికి పోయిందో ఎవరూ చెప్పలేరు. మన రాష్ట్రంలో లా అండ్ ఆర్డరు పరిస్థితి చూస్తే బాగా ఉన్నాయో లేదో చూడాలి. రజబాలీగారు పెద్దలు. వారు జైళ్ళలో కూడా ఉన్నారు. ఆయన జాగ్రత్తగా ఆలోచన చేసే మనిషి. అటు

వంటివాడు మన రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేదంటే వారితో నేను ఏకీభవించ లేకపోతున్నాను. శాంతి భద్రతలు యీరాష్ట్రంలో పదిలంగా ఉన్న విధంగాదేశంలో మిగతా 23 రాష్ట్రాలలో కూడా ఎక్కడా పదిలంగా లేదు. అందువలన యిపుడు మొత్తం పరిస్థితులు చూసుకుంటే మన రాష్ట్రంలో శాంతిభద్రత పరిస్థితి బాగుందని మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజబాలి :— ఆత్మరక్షణ జన్మ హక్కుగాభావించి బ్రతుకు తున్నాము తప్ప పోలీసులమీద ఆధారపడి ఎవరు బ్రతకడం లేదు.

శ్రీ నాదెండ్ల భాస్కరరావు :— ఆ మాట అంటే నేను చెప్పేది ఏమిటంటే యీ సమాజాన్ని,సంఘాన్ని నడిపేది మన పూర్వికులు యిచ్చిన సాంప్రదాయంతప్ప మరేమీ కాదు. మంచి ప్రవర్తన అలవర్చుకునేలా యితర ఆస్థులను ఆశించకూడదు పరాయి స్త్రీలను తాకకూడదు, మంచి భావములతో మనుషులు ఉండాలని మన పూర్వీకులు యిచ్చిన సాంప్రదాయంవల్ల తప్ప వేరొకటి కాదు. పోలీసులను సర్వకాల సర్వ అవస్థలయందూ ఉంచడం సాధ్యం అయ్యే పనికాదు. దానివలన పోలీసు డిపార్టుమెంటు మీద ఎక్కువఖర్చయి మిగతా ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించ డానికి డబ్బు సరిపోదు. అది యిక్కడ అందరికి తెలిసిన విషయమే. తరువాత రెడ్డెయ్యగారు మాట్లాడుతూ పార్క్ పోలీసు పోర్టు ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. ఇది ఒక మంచి ఆలోచనే కాబట్టి అది చేస్తాము. తరువాత నారాయణ స్వామిగారు టీచర్ల పెన్షన్ను గురించి మాట్లాడుతూ పర్చిక్యులర్ డే అని అప్లయి చేయవద్దన్నారు. వెంకటరత్నంగారు కూడా అదేమాట అన్నారు. ఈ విషయంలో సుప్రీమ్ కోర్టు జడ్జిమెంటు ఒకటి ఉంది. దాని ప్రకారంగా అందరికి పెన్షన్ యివ్వాలన్నారు. అందువలన ఒకటి యాక్సెప్ట్ చేస్తే అందరికీ యివ్వవలసి వచ్చి దానికి 10 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని నాకు ఆఫీసర్లు చెప్పారు. దాని లోతుపాతులు చూడమని చెప్పడం జరిగింది. దానిమీద ప్రభుత్వం ఆలోచన చేసిన తరువాత ఒక నిర్ణయం తీసుకోబడుతుందని మనవి చేస్తున్నాను. తరువాత ఓవాసి గారు, అమానుల్లాఖాన్ గారు ఆంధ్రాయూనివర్సిటీలో రెండు కేసులు విషయంలో ఎవరో చనిపోతే వేరేవారిని ఆరెస్టు చేసారని అన్నారు. సి.బి.ఐ.డి. వాళ్ళు రెండుకేసులలో

చార్జి షీటులు వేసారు. దానిమీద కేసులు నడుస్తున్నాయి. ఎవరిని విచక్షణతో చూడడం జరగదు. మైనారిటీ, మెజారిటీ అనే భావన యీ ప్రభుత్వానికి లేదు. మైనారిటీ కమ్యూనిటీ హక్కులను రక్షించాలని యీ ప్రభుత్వానికీ బాధ్యతగా ఉంది. తరువాత దగ్గుపాటి చౌదరిగారు మాట్లాడుతూ నక్సలైట్లకు, పోలీసులకు మధ్య అవగాహన ఉన్నట్లు ఒక ఆర్టికల్ వచ్చిందన్నారు. అది సత్యదూరమైన విషయం. ఆ వ్రాసిన పేపరు రిపోర్టు యింద బోల్డ్ ఎలిగేషన్ ఏ విధంగా వ్రాసారో నాకు తెలియదు. అందువల్ల యిలాంటి విషయాలలో పోలీసువారిని అపాదించడం మంచిది కాదు. ఈ నక్సలైట్సు యాక్టివిటీలు యీ పోలీసులు తగ్గించాలనే చూస్తున్నారు. నేను మూడురోజుల క్రితము వరంగల్ వెళ్ళినపుడు భూపేట వ్రక్కన ఒక గ్రామం చూసాను. అక్కడ రైతాంగానికి, ప్రజానీకానికి ప్రభుత్వానికి మధ్య సంధానం లేకుండా చేసారు. విద్యార్థులకు, టీచర్సుకు కూడా ఉపన్యాసాలు యిచ్చి పాడు చేసినపుడు నన్ను తీసికెళ్ళి ఆ గ్రామంలో కరెంటు స్విచ్ ఆన్ చేయించారు. ఆ గ్రామం దగ్గరలోనే ఒక పోలీసు స్టేషను పెట్టించారు. ఒక కాలని కూడా కట్టించారు ఆ విధంగా పోలీసు డిపార్టుమెంటువారు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ఉండి వారి ద్వారి మధ్య వారధి ఏర్పరచడంలో సఫలీకృతులు అయినారు. అందువల్లనే పోలీసు వారిని అభినందించాను. ఈలాంటి యాక్టివిటిస్ ద్వారానే ప్రజలను ప్రభుత్వం దగ్గరకు తీసుకొని వచ్చినపుడు ప్రజలుకూడా బ్రెలు పెంచుకొని, పాలు అమ్ముకొని పిసాదించుకునేలా చేసి పోలీసు డిపార్టుమెంటువారు ప్రజలను ప్రభుత్వానికి దూరం కాకుండా చేస్తున్నారు. ఇక ఫయిర్ స్టేషన్స్ విషయంలో సభ్యులు అడిగారు. ఇది వరకు రెండు లక్షలు ఒక ఫయిర్ స్టేషను పెట్టడానికి కట్టాలన్నపుడు అవి పెట్టడానికి అవకాశం లేకపోయింది. ఇపుడు దానిని 50,000 రూపాయలకు తగ్గించి వేయడం జరిగింది. ఈ సంవత్సరం 1983-84లో 33 ఫయిర్ స్టేషనులు ఓపెన్ చేయాలనుకుంటే అపుడే 32 ఫయిర్ స్టేషన్సు ఓపెన్ చేయడానికి ప్రతిపాదనలు తీసుకోవడం జరిగింది. వచ్చే 1984-85 సంవత్సరంలో 28 ఫయిర్ స్టేషన్సు తీసుకువస్తున్నారు ఈ విధంగా ప్రభుత్వం దగ్గరకు ప్రజానీకాన్ని తీసుకుపోవడం జరిగింది. రామకృష్ణారావుగారు మాట్లాడుతూ మేము రెండుమందిమి ఉన్నాము వారి తరపున 200

మంది ఉన్నారన్నారు. నేను ఆ రోజు అన్నది ఏమిటంటే మీరు ఎందుకు అట్లా గడిబిజి పడతారు. పోలీసువారిని డిపెక్టు చేసిన కేసులమీద అభినందించి ఉంటే అది పొరపాటు ఏమీలేదు. అని ఆ రోజు నా వాదనను ఎవరు చేసుకోవడానికి మాత్రమే అట్లా అన్నాను. కాని వేరొక విధంగా వారు అనుకోకూడదని మనవి చేస్తున్నాను. కొత్తగూడెం, తుంగతుర్తి, అనంతపురం గురించి చెప్పారు. భద్రాచలంలో ఒక ఫయిర్ స్టేషను వుంది. మిగిలిన ప్రాంతాలలో ఫయిర్ స్టేషన్సు లేవన్నారు. ఆ ప్రాంతాలకు కూడా ఆ ఫెసిలిటీస్ ఎక్స్టెండు చేయిస్తాను. మా పక్షంనుంచి మోహన్‌రెడ్డిగారు, రాజకుమారిగారు యింకా అనేకమంది సభ్యులు అనేక సూచనలు చేసారు. తప్పకుండా అవన్నీ చూస్తాము.

కొంతమంది సభ్యులు ప్రభుత్వ కార్యక్రమాలను అప్రిషియేట్ చేస్తూ యింకా చేయాలన్నారు. ప్రభుత్వం కాయకష్టులా, జంకూ, బొంకూ లేకుండా నిర్భయంగా నిర్మొహమాటంగా లా అండ్ ఆర్డర్ సిట్యుయేషను సిటీలో మరొకచోట స్థిరంగా ఉండాలనే పనిచేస్తున్నది. ఈ లా అండ్ ఆర్డరు సిట్యుయేషను యితర రాష్ట్రాలలో కంటే మన రాష్ట్రంలోనే బాగుంది. పోలీసు డిపార్టుమెంటు కూడా ఎఫిషియంటుగా పనిచేస్తున్నది. ఇపుడు యీ డిమాండుమీద యిచ్చిన కట్‌మోషన్సును సభ్యులు విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను. తరువాత తెలుగుబాష అభివృద్ధి కొరకు 5300 టైపు రైటర్స్ యీ సంవత్సరం క్రొత్తగా యివ్వడం జరిగింది. అంతేకాకుండా విజయవాడలో కూడా క్రొత్త ప్రింటింగు ప్రెస్ స్టార్టు చేసాము. తరువాత కడపలో జైల్సులో పాతకాలపు రేట్లతోనే బండీలను మెయిన్‌టైన్ చేస్తున్నారన్నారు. 3-50 రూపాయలు యిదివరకు భత్యం క్రింద ఉంటే సెంట్రల్ జైలులో ఉండేవారికి యిపుడు 5 రూపాయలకు పెంచడం జరిగింది. అయితే ఎక్స్‌పాండు చేయాలనేది రామకృష్ణారావుగారి కోరిక కాబోలు. పరిస్థితి చూసి పరిశీలిస్తాము. వరంగల్‌లో ఆడిషనల్ గ్రాంటు యివ్వడం జరిగింది. జైలును అభివృద్ధి చేయడానికి కాను దీనిని ఇవ్వడం జరిగింది. ఆక్యుపెన్సీ కూడా జరుగుతుంది. ఓపెన్ జైల్సు రెండు ఉన్నాయి. ఇంకా ఎక్కువ [illegible] మా పార్టీనుంచి కె. బాపన్నగారావుగారు అంటూ, కేవలం జైల్సును పెంచడమేకాదు రిఫర్మేటివ్స్ తీసుకురావాలని

For 1984-85 Demands for Grants
Police Administration
Jails Administration
Stationery and Printing Department
Fire Services
Treasury and Accounts Administration
Pensions
Loans to Government Servants and
other Miscellaneous Loans
Administration of Justice.

సూచించారు. అవి చాలా మంచి సూచన. ఆలోచించడం జరుగుతుంది. కనుక ఈ పద్దులను ఏలాంటి కట్ మోషన్స్ లేకుండా గ్రాంటు చేయాలని కోరుతున్నాను

شری محمد امان اللہ خان :- ڈائری اکاؤنٹری کمیٹی میں صرف ٹیلگو دیشم کے ایم ایل اے کو شامل کیا گیا - اپوزیشن پارٹیوں میں ایک بھی رات میں ۱۱ آدمیوں کو گرفتار ہوا ایسی بات کسی کو بھی گرفتار نہیں کیا گیا اس کا جواب دیجئے ۔

شری ایم بھاسکر راؤ :- ہمیں اپوزیشن سے دیکھونگے ۔

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :— రిపోర్టులోనే ఉంది ఎక్కడెక్కడ మర్డర్స్ జరిగాయన్నేది. ఎక్కడా అరెస్టులు చేయలేదు.

Sri N. Bhasakara Rao :— Some people have already been arrested and if still, the Hon'ble Member has got any doubt, I will furnish the information to him.

శ్రీ మహమ్మదు రజాబ్ ఆలీ :— అధ్యక్ష. నాకు ఒక విషయం రాలేదు. రాష్ట్రంలో ఉన్న అనేకమంది యావజ్జీవ ఖైదీలున్నారు. వారికి రీజవబుల్‌గా పెరోల్ మంజూరు చేసే విషయంలో పోలీసు వెరిఫికేషన్ అనే పేరుతో పుణ్యకాలం దాటి పోతోంది. దానిని రెక్టిఫై చేసి, కొంతమేరకైనా తగ్గించడానికి ఏదైనా యంత్రాంగం పెట్టి వాస్తవమైన పెరోల్ కేసులకు త్వరగా శాంక్షన్ చేసే విషయం ఆలోచించి, జరుగుతున్న విలంబన తొలగించడానికి చర్యలు తీసుకుంటారా అంటే సమాధానం చెప్పలేదు.

శ్రీ ఎన్. భాస్కరరావు :— అధ్యక్ష, వారు చెప్పింది వాస్తవమే. నేను మరచిపోయాను. ఏదయినా స్పెసిఫిక్‌గా ఒక కేసులో డబ్బు తీసుకుని పెరోల్ ఇచ్చారంటే చూడవచ్చును. అవి జనరల్‌గా వదిలేశాము. వారు స్పెసిఫిక్‌గా చెబితే చర్య తీసుకోవడం జరుగుతుంది. మార్పు తీసుకురావాలన్న వారి అభి

ప్రాయంతో ఏకీభవిస్తున్నాము. వారినికూడా చెప్పమనండి. నేను కూడా ముఖ్య మంత్రిగారితో ఆలోచిస్తాను.

శ్రీ ఎం. కృష్ణారావు :— మూడు నాలుగు సంవత్సరాలు కంటిన్యుయెస్‌గా పెరోల్‌మీద ఉన్న కేసులున్నాయి. డబ్బు పెట్టకపోతే ఇది సాధ్యమా?

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— మంత్రిగారు తప రిపోర్టులో 33 ఫయిర్ స్టేషనులు శాంక్షన్ అయినట్లు, 31 ఇన్‌స్టాల్ చేయబడినట్లు చెప్పారు. రిపోర్టు ప్రకారం ఇన్‌స్టాల్ చేయబడింది 16 మాత్రమే. కేటాయించిన రు. 43 లక్షలు గవర్నమెంటుకు సరెండర్ చేయబడింది.

శ్రీ ఎన్. భాస్కరరావు :— అధ్యక్ష, 33 ఫయిర్ స్టేషన్సుకు ఆర్డర్సు ఇచ్చాము 16 ఓపెన్ అయినాయి.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— అధ్యక్ష, పోలాజిగూడలో ఎప్పటినుంచో ఫయిర్ స్టేషను ఉంది. దట్ హాజ్ గాన్ డిఫంక్ట్. అక్కడి సిబ్బందితో ఆర్డర్లీ లలాగా అధికారుల తమ ఇంటి పని చేయించుకుంటున్నారు. ఆ ఆరోపణ గురించి చెప్పలేదు.

శ్రీ ఎన్. భాస్కరరావు :— అధ్యక్ష, పోలాజిగూడా విషయం నేనుతెలుసుకుంటాను. ఫయిరు స్టేషన్లు మాత్రం 33 శాంక్షను అయినాయి. అందులో 31 ఓపెన్ అయినాయని అధికారులు ఎపెర్టు చేశారు. ఈ బుక్ ప్రింటు అయ్యేవాటికి 16 అయివుండవచ్చును. నేనుకూడా ఈ మధ్య నాలుగయిదు ఓపెన్ చేశాను. 83-84 సంవత్సరంలో 33 ఫయిర్ స్టేషన్లు ఓపెన్ అయ్యాయి.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— పోలాజిగూడాలో సిబ్బంది ఆర్డర్లీలాగా వాడుకుంటున్నారు.

శ్రీ ఎన్. భాస్కరరావు :— తప్పకుండా ఎంక్వయిరీ చేయిస్తాము. ఇక రామకృష్ణారావుగారు ఒక జిల్లాకు చెందిన పోలీసు అధికారులమ ఉంచడం అనేదాని గురించి అడిగారు. జనరల్‌గా ఒక ప్రిన్సిపల్ ఉంది. ఆదే జిల్లావారిని అక్కడే

ఉంచరాదని ఉంది. ఒకవేళ కానిస్టేబుల్ ప్రమోట్ అయి ఉన్నాడేమో తెలుసు కుంటాను.

శ్రీ ఎం. రామకృష్ణారావు :— సి.ఐ. హోదా గల వారు ఉన్నారు.

శ్రీ ఎన్. భాస్కరరావు :— వారు అదే జిల్లాలో అయితే ఆ ప్రొహిబిషన్ లోకి వస్తారు. తెలుసుకుని చర్య తీసుకుంటాము.

శ్రీ ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా, వరంగల్, కరీంనగర్, అదిలాబాదు జిల్లాలలో నక్సలైట్ల మూవ్‌మెంటును కర్బ్ చేయడానికి స్పెషల్ డి.ఐ.జిని వేశారు. కానీ వారి క్రింద స్టాపును ఇవ్వనందున పని చేయలేకపోతున్నారు. కనుక స్టాపును వెంటనే వేయించే ఏర్పాటు చేయాలి. హైదరాబాదులో మూసీ దాటిన తరువాత దిల్ సుఖ్‌నగర్, సైదాబాదులో ప్రాంతాలలో ఒక్క ఫయర్ స్టేషను కూడా లేదు. లాస్ట్ హైం కూడా కట్ మోషన్ ఇచ్చాము. అప్పుడే ప్రామిస్ చేశారు. కానీ రాలేదు. ఈ సారైనా ఏర్పాటు చేయాలి. వనస్థలిపురంలోని పోలీసు స్టేషనులో జెలిఫోను లేదని ఇంతకు ముందుకూడా చెప్పాము. ఆ ఏర్పాటు కూడా చేయాలి.

శ్రీ ఎన్. భాస్కరరావు :— అధ్యక్షా, నేను మూడు రోజులక్రితం వరంగల్ వెళ్ళాను. సంబంధించిన ఆఫీసర్లను కలిశాను. అంతా బాగానేఉందని చెప్పారు నక్సలైట్ల మూవ్‌మెంటును కూడా బాగా కంట్రోలు చేస్తున్నట్లు చెప్పారు. స్టాపు తక్కువగా ఉందని వారు చెప్పలేదు. గౌరవ సభ్యులు చెప్పిన మేరకు ఎంక్వయిరీ చేయిస్తాను. హైదరాబాదు ఏరియాలో ఫయర్ స్టేషను గురించి ఆలోచించడం జరుగుతుంది.

శ్రీ ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా, వనస్థలిపురం పోలీసు స్టేషనులో జెలి ఫోను లేదని మూడుసార్లు సభలో చెప్పాను.

కుమారి టి. వెంకటరత్నం :— అధ్యక్షా, నేను ఒకవిషయం గతఅసెంబ్లీలో కూడా చెప్పాను. రోడ్డుమీద ఎవరైనా [illegible] చేస్తుంటే వచ్చుకోవలసిన బాధ్యత గల ఎ.ఎస్.ఐ. పోలీసులే ఉదయం నుంచీ రాత్రి వరకూ [illegible], విధినిర్వహణ

చేయడమనేది ఎంతవరకు సమంజసం? ఏ కేసులు తీసుకువెళ్ళినా వినుపించుకునే స్థితిలో లేరు. సర్కిల్ ఇన్స్‌స్పెక్టరు త్రాగి విధులు నిర్వహిస్తున్నారు. అసలు మీగతా ఏ ఆఫీసరైనా త్రాగి వీధి నిర్వహణలో ఉంటే నేరం. అటువంటిది పోలీసు అధికారులే ఈ రకంగా చేయడం నేరం. కనుక ప్రత్యేకంగా చట్టరూపంగా చర్య తీసుకునే విధానం ప్రవేశపెడతారా? కంప్లెయింటు ఇస్తే చేస్తామనే ఆన్సర్ నాకు వద్దు.

శ్రీ ఎన్. భాస్కరరావు :— త్రాగి డ్యూటీలో ఉండటం చట్ట రూపంగా నేరం. ఏ అధికారి అయినా శిక్షార్హుడే. చర్య తీసుకోక తప్పదు. ఎవరున్నారో చెప్పండి. చర్య తీసుకుంటాము.

కుమారి టి. వెంకటరత్నం :— ఆ రకంగా అయితే చాలామందిని తీసేయాలి

శ్రీ బి. హెచ్. భూపతిరావు :— అధ్యక్ష, పోలీసు వద్దుపై మంత్రిగారు చాలా శాంతంగా బ్రహ్మాండంగా చెప్పారు. 1984 సంవత్సరం తరువాత రాబోయే పరిణామాలకు ముఖ్యమంత్రిగారి తరపున భాస్కరరావుగారు భద్యత వహించవలసి ఉంటుంది. ఏమంటే పోలీసు స్టేషనులో పేదవాడు కానీ ఏవరైన తమకు అన్యాయం జరిగిందని కంప్లయింటు ఇస్తే. అది ముట్టిందని రశీదు యివ్వాలి. .కాని ఇవ్వడము లేదు. ఇచ్చినా, ఆ నేరం మూడుసార్లు విచారణ చేయబడిందని రుజువు కాలేదు కనుక కేసు వెనక్కి తీసివేయబడిందని అంటారు. తనీనం రశీదు ఇచ్చే ఏర్పాటు చేయాలి. ఖమ్మం జిల్లాలోని ఆశ్వారావుపేట, సత్తుపల్లి, వెంకటాపురం తాలూకాలలో 70 కి.మీ. దూరం వుంది. ఫయిర్ స్టేషను లేదు.

శ్రీ ఎన్. భాస్కరరావు :— పోలీసు వారిని నేను సర్టిఫికేటు ఇచ్చారని 1-30 p.m
చెప్పడంలేదు. ఉన్నది ఉన్నట్లుగా వాస్తవం చెప్పుకోవాలి. నా చిన్నప్పుడు పోలీసులు ఎవరైనా మా వూరికి వస్తే పెద్దవాళ్ళంతా పారిపోతుండే వారు.

మధ్యర్ స్పీకరు :— ఇప్పుడు మనల్ని చూసి వాళ్ళు పారిపోతున్నారు.

శ్రీ ఎన్. భాస్కరరావు :— ఇప్పుడు ఎమ్.పి., డి.జి.పి. వచ్చినా లెక్క చేయడం లేదు. మాప్పు వచ్చింది. దానిని మనం ఒప్పుకోవాలి.

For 1984-85 Demands for Grants
Police Administration
Jails Administration
Stationery and Printing Department
Fire Services
Treasury and Accounts Administration
Pensions
Loans to Government Servants and
other Miscellaneous Loans
Administration of Justice.

శ్రీ మహమ్మద్ రజాబ్ ఆలీ :— రసీదులు సంగతి చెప్పండి. రిపోర్టు ఇస్తే రసీదులు ఇవ్వడంలేదు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :— రసీదులు ఇప్పించమంటున్నారు. ఇప్పించండి

శ్రీ ఎన్. భాస్కరరావు :— ఆ స్పెసిఫిక్ కేసులో చెబితే తప్పకుండా చేస్తాను. జనరల్‌గా అలాంటి పొరపాటు జరిగితే సరిచేస్తాము.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, జైల్ మాన్యుయల్ ఓల్డ్ హైదరాబాదు స్టేట్ ది తెలంగాణా ఏరియాలకు ఉన్నది. ఆంధ్ర ఏరియాలకు ఈ జైల్ మాన్యుయల్ అనేది కొంచెం రిజిడ్‌గా ఉన్నది. పుడ్ ఫెసిలిటీస్, హాబిటేషను ఫెసిలిటీస్ ఈ మాన్యుయల్‌లో ఎక్కువగా వున్నది. తెలంగాణా ఏరియాలో ఉన్న జైల్ మాన్యుయల్, ఆంధ్రఏరియాకు ఎక్సెటెండు చేయడం పెద్ద కష్టమైన పనికాదు. అది చేయకపోవడం ఆంధ్ర ఏరియాలో ఉన్న జైల్ ఇన్‌మేట్సు అంతా ప్రయత్నం చేసి తెలంగాణా ఏరియా జైలుకు వచ్చి క్రౌడ్ అవుతున్నారు. ఈ మాన్యుయల్ అక్కడ కూడా ఎక్సెటెండు చేయండి. మంత్రిగారు ఆ విధంగా చేస్తారని అస్యూరెన్సు ఇస్తారా?

శ్రీ ఎన్. భాస్కరరావు :— అలాంటిది ఉంటే సరిచేస్తాము. There are so many facilities - two cups of tea for every prisoner- cconut oil for hiar - combs - washing soaps and toilet sops -special diet on festival occasions - third set of cloth to prisoners Jhangias and banians to prisoners sanitary towes tofemale prisoners vehicle to transport sick prisoners - and many things are there.

